

బీఆర్ఎస్‌లో చేరుతున్న జగత్‌పల్లి యువకులు

## గులాబీ గూటికి జగత్‌పల్లి యువకులు

పెద్దమందడి, నవంబర్ 18: మండలంలోని జగత్‌పల్లికి చెందిన యువకులు శనివారం బీఆర్ఎస్ నాయకుడు జగత్‌పల్లి విష్ణు ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. ముందుగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతికార్యకర్త శక్తివంచన లేకుండా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకునేలా కృషిచేయాలన్నారు. పార్టీలో పాత, కొత్త తేడా లేకుండా సమన్వయంతో పనిచేసి పార్టీ గెలుపులో భాగస్వాములు కావాలన్నారు. పార్టీలో చేరిన వారిలో శ్రీకాంత్, తిరుపతి, శివ, రమేశ్, శివ, అశోక్, శివ, మల్లేశ్, నరేందర్, ప్రశాంత్, శివ, యాదయ్య, గోపాల్, మల్లేశ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌కు అండగా ఉండాలి

- మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- సింగిరెడ్డి వాసంతి

గోపాల్‌పేట, నవంబర్ 18: అన్నివర్గాల ప్రజలను ఆదుకుంటున్న బీఆర్ఎస్‌కు అందరూ అండగా ఉండాలని, అన్నిరంగాలను అభివృద్ధి చేస్తున్న కేసీఆర్ సర్కార్‌ను మరోమారు అధికారంలోకి తెచ్చుకునేందుకు కారుగుర్తుపై ఓటు వేసి, వనపర్తి అభివృద్ధి ప్రదాత మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆమె మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో యాదవ సంఘు నాయకులు, సభ్యులతో సమావేశమయ్యారు. గ్రామంలోని సోమేశ్వర ఆలయం వద్ద మండపం నిర్మించాలని, యాదవ సంఘం పాత భవనం శిథిలావస్థలో ఉన్నందున నూతన భవనం నిర్మించాలని, రెండో విడుత గొర్రెల పథకం కోసం దరఖాస్తు చేసుకొని డీడీలు చెల్లించిన లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లు మంజూరు చేయించాలని లబ్ధిదారులు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నికల తర్వాత లబ్ధిదారులందరికీ గొర్రెల యూనిట్లు మంజూరు కానున్నట్లు తెలిపారు. ఎవరూ నిరాశ చెందవద్దన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంద భార్గవి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, గొర్రెల కాపరుల సంఘం



గోపాల్ పేటలో యాదవ సంఘు నాయకులతో సమావేశమైన సింగిరెడ్డి వాసంతి

జిల్లా అధ్యక్షుడు కురుమూర్తియదవ్, ఉపాధ్యక్షులు కందూరు చంద్రయ్య యాదవ్, గ్రామాధ్యక్షుడు పుల్లయ్యయాదవ్, ఉపాధ్యక్షుడు ఎర్రగట్టు కుర్మయ్య యాదవ్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు అడ్డాకుల తిరుపతియాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గాజుల కోదండం, నాయకులు రాములుయాదవ్, కాశీనాథ్, శ్రీశైలం, పర్వతాలు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


# నాడు వలసలు.. నేడు వ్యవసాయం

- నియోజకవర్గ అభివృద్ధే మంత్రి నిరంజన్‌రెడ్డి ధ్యేయం
- అభివృద్ధి చేసిన నాయకుడిని మరోసారి ఆశీర్వదించాలి
- ఇంటింటి ప్రచారంలో మంత్రి నిరంజన్‌రెడ్డి కూతుళ్లు డాక్టర్ ప్రత్యూష, తేజశ్విని

ఖిల్లాఘణపురం, నంబర్ 18: ఆంధ్రా పాలకుల పాలనలో వలసలకు నిలయంగా ఉన్న ఉమ్మడి జిల్లాలో నేడు వ్యవసాయం చేసుకొని వలసలను నివారించిన ఘనత వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి దక్కుతుందని మంత్రి కూతుళ్లు డాక్టర్ ప్రత్యూష, తేజశ్విని పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా వారికి మహిళలు బొట్టుపెట్టి ఇండ్ల వద్దకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వనపర్తి నియోజకవర్గంలో బీడువారిన భూములను కృష్ణా నీటితో తడపడంతో నేడు రైతులు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, రైతులతోపాటు రైతు కూలీలకు కూడా పనులు దొరుకుతున్నాయన్నారు. సంస్థానాధీశుల కాలంలో గణపసముద్రం నిర్మించారని, వర్షాలు లేక చెరువు నిండని దుస్థితి ఆనాడు ఉండేదనని.. కానీ ఖిల్లాఘణపురం మండలానికి కృష్ణానీటిని తీసుకొచ్చి ఎప్పుడు నీటితో నిండని గణపసముద్రాన్ని నింపి అలుగు పారించిన ఘనత మంత్రి నిరంజన్‌రెడ్డిదేనన్నారు. ఉమ్మడి జిల్లాలో సాగునీరు లేక పంటలు పండక గ్రామాలను వదిలి ముంబై, హైదరాబాద్, దుబాయ్‌కి వలసలు వెళ్లిన ప్రాంతంగా ఉండేదని.. అందులో ఖిల్లాఘణపురం వలసలకు నిలయంగా ఉండేదన్నారు. మంత్రి నిరంజన్‌రెడ్డి సాగునీటిని తీసుకొచ్చి వలసలను నివారించారన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రి నిరంజన్‌రెడ్డికి మరోకసారి అవకాశం ఇచ్చి మరింత అభివృద్ధి చేసుకోవాలని, అందుకు కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ఖిల్లాలో కారు గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థిస్తున్న డాక్టర్ ప్రత్యూష



ఖిల్లాలో కారు గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థిస్తున్న తేజశ్విని

## పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, నవంబర్ 18: మండలకేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని బలిజపల్లిలో బీఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు పానుగంటి రాజు, భాస్కర్, నాగరాజు, నాగన్న, సాయికుమార్, ఎద్దుల రాజు, గట్టు, శివ, రమేశ్, రంజిత్, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



బలిజపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# బీఆర్ఎస్‌గెలుపేలక్ష్యంగా ప్రచారం

వనపర్తి, నవంబర్ 18:వనపర్తి పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీశ్రేణులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా 6,12, 29, 33వ వార్డుల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు కంచెరవి, భారతీప్రేమ్‌నాథ్‌రెడ్డి, అలివేలుగోపాల్ తదితర నాయకులు మంత్రి నిరంజన్‌రెడ్డికి మద్దతిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ప్రాంతం 10ఏండ్ల కిందట ఎలా ఉండేదో మీ అందరికీ తెలుసునని, తెలంగాణ వచ్చాక ఈ పదేండ్లలో ఎలా మార్పు వచ్చిందో చూస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, మంత్రి నిరంజన్‌రెడ్డి ఏం చెప్పారో.. చేసి చూపించారన్నారు. మంత్రి నిరంజన్‌రెడ్డి చేసిన అభివృద్ధితోనే ఈ ఎన్నికల్లో ముందుకు వెళ్తున్నారని, ఆయనను ఆశీర్వదించి మరోసారి గెలిపించుకుంటే మరింత మోడల్ సిటీగా వనపర్తిని మార్చుకోవచ్చన్నారు. అందుకే ఈనెల 30జరిగే పోలింగ్‌లో కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించుకుందామని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగన్నయాదవ్, లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ నందిమల్ల అశోక్, గణేశ్,గులాంఖాదర్‌ఖాన్, రహీం, తిరుపతియాదవ్, నర్సింహారెడ్డి, రమేశ్, వెంకటేశ్, గౌస్, బాలరాజు నాయకులు పాల్గొన్నారు.





పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

## జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

శ్రీరంగాపురం, నవంబర్ 18: మండలంలోని వెంకటాపురంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. ఈ సందర్భంగా యువ నాయకుడు వెంకటేశ్ మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రచారం చేశారు. వెంకటాపురంలో గడపగడపకూ తిరుగుతూ తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని వివరించారు. కారుగుర్తుకు ఓటు వేసి మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు